# దిశాంబరి

శ్రీమతి తాడికొండ రాధావసంత

౧

ఉత్తర విశాఖపట్నం జిల్లాలో, కొత్తవలస గ్రామంలో, ఊరిమధ్య ఉన్న రామన్న పంతులు ఇంటిలో రామన్న పంతులూ, అతని భార్యా, అతని ముదుసలి తల్లిదండ్రులూ, ఒక వెధవాడ బడుచూ, ఆరుగురు పిల్లలూ అందులో పెద్దబ్బాయికి భార్యా ఇద్దరు బిడ్డలూ, రామన్నపంతులు ఆరుగురు పిల్లల్లో నలుగురు మగవాళ్ళు, ఇద్దరు ఆడపిల్లలూ మొత్తం పదునాలుగు ప్రాణాలు కాపరం ఉంటున్నారు

రామన్నపంతులుకి చెరువు క్రింద నాలుగెకరాల మాగాణీ, పన్నెండెకరాల మెరకా ఉంది పెద్దకొడుక్కు చదువు ఫస్టుఫారంతో పూర్తి రెండోవాడు ఇంటరుమిడియటు విజయనగరంలో చదువుతున్నాడు తెలివయినఘటం అతనిపేరు జగన్నాథం మూడవ వాడు విజయనగరంలో ఫిఫ్తుఫారం చదువుతున్నాడు.

౨

రామన్నపంతులు ఆవీధిబడికి ఏకైకోపాధ్యాయుడు ఆ వీధిబడి రాబడి ప్రభుత్వంవారి ధర్మం వల్ల ఎనభై నాలుగు రూపాయల అయిదణాల నాలుగు పైసలు భూములవల్ల రాబడి పన్నుపోను రెండునూర్ల ఎనభై ఇది ఆ మహాకుటుంబానికి ఆధారం.

ఆ వూరు దరిద్రపూర్ణము. చదువుకొనే పిల్లలందరు మహా కుచేలోపాఖ్యాన పాత్రలు

విజయనగరంలో చదువుకునే పిల్లలిద్దరూ వారాలుచేసీ, చందాలు వసూలుచేసీ, చదువుకొంటున్నారు అందులో పెద్దవాడు చాలా తెలివయిన వాడు ఇంటరు పరీక్షకు వెడుతున్నాడు అఖిలాంధ్ర విశ్వ విద్యాలయంలో అతడు మొదటిగా విజయంపొందుతాడని అందరి ఆచార్యుల దృఢనమ్మకం

౩

చీకటిని చీల్చుకు ఒక్క వెన్నెల కిరణం ప్రత్యక్షమయింది కాలం ఒకలా ఉండదు జీవితంలో ప్రయాణం చెయ్యగా చెయ్యగా ఎప్పటికయినా దారికనిపిస్తుంది ఎన్ని కష్టాలు ఉన్నా ఓర్పు, ఆనందమూ ముఖ్యావసరం దృఢమైన నమ్మకాలతో మనకు రాబోయే అదృష్టాన్ని ఊహించుకుంటూ నిత్యానందమూర్తిగా వికసించిపోయే వ్యక్తికి ఫలం ప్రత్యక్షమవుతుంది జగన్నాథం అద్భుతమయిన వ్యక్తి, తన అదృష్టం నందు, మనస్సునందూ, తనుచేయగల పనుల యందు నమ్మకంతో భగవంతునియందు విశ్వాసంతో జీవితంలో ఉత్తమగతిని ప్రయాణం చేసే గంభీర హృదయుడతడు అనుకోకుండా జగన్నాథం జీవితంలో చంద్రికా మధుర మందహాసం స్పందించింది

జగన్నాథం తెలివి తేటలు చూసి, రూపురేఖా విలాసాలు చూసి, ఒక భాగ్యవంతుడు, నరసింహారావు పంతులు తన పుత్రిక విద్యా

సుందరిని యిచ్చి ఆ బాల్లుణ్ణి ఇల్లరికం ఉంచుకుందామని ధృడ నిశ్చయం చేసుకున్నాడు అతని కూతురు ఫిఫ్తుఫారం చదువుతోంది ఇతడా అమ్మాయికి ఇంటి దగ్గర చదువు చెప్తాడు అతనికి పదిహేను రూపాయిలు యిచ్చే వాడు నరసింహారావు పంతులు

నరసింహారావుపంతులు రామయ్య పంతులు గారితో ఈ విషయం మాట్లాడి సంబంధం నిశ్చయము చేసికోడానికి, ఉభయ ఖర్చులు తానే పెట్టడానికి, మొదలయిన పెళ్ళిషరతుల్ను తనపట్టు కోటు జేబులో దాచి పురోహితుణ్ణి ఇద్దరు స్నేహితుల్నీ తీసుకొని బయలుదేరాడు

వారు ఊళ్ళోకి వచ్చారు ఆ విషయం కబురువచ్చి రామయ్య పంతులు భయ పడ్డాడు సంతోషంతో అకాశము అంటాడు

౪

సాయంకాలానికి కాబోయే వియ్యాల వారు వచ్చారు ఫూరిలో పెద్దలువచ్చారు రామయ్య పంతులు వీధిబడిలోని చాపలన్నీ తెప్పించి మండువాలో వేయించాడు

చివరకు తాంబూలాలు పుచ్చు కున్నారు వియ్యపరాలుగారేరీ అన్నారు

వంటింటి పక్కగదిలో గొణ్ణెంపై ఉన్న ఒక్క చీరా ఆరవయిచు కున్నది ఆ ఉత్తమా ఇల్లాలు అది ఆరలేదు ఏవో చిరుగులు పాత చుట్టబెట్టుకు తిరిగి వియ్యాలవారు రాగానే గది లోకి పరుగెత్తి తలుపు వేసుకున్నారు

పెద్ద అబ్బాయి వచ్చి "అమ్మా! తలుపు తీయవే! రావే! జగ్గిగాడి కాబోయే మామ గారు వెళ్ళిపోయి వచ్చారు నిన్ను చూస్తారట్" అన్నాడు

"అబ్బిగా! నా చీర ఆరిందేమో చూచి పట్టుకురా! ఆరకపోయినా పట్టుకురా! మడిలో ఉన్నాను అని చెప్పుకుంటాను" అని అంటూ ఆ ఇల్లాలు చిరిగిన పాత చుట్ట బెట్టుకుని తలుపు తీసింది ఆమె కళ్ళనుంచి మహానదులు ప్రవహిస్తున్నవి

పెద్దకొడుకు ఆరీ ఆరని చీర తీసుకు వచ్చినాడు అది కట్టుకుని మొగం తుడుచుకుని రూపాయంత కుంకుమబొట్టు పెట్టుకుని వస్తే ఆ తల్లి దరిద్రతలో నన్నా గంభీరంగా ఉంది మండువా లోపలి గుమ్మం దగ్గరనుంచొని "అన్నగారూ! నా మనస్ఫూర్తిగా మా జగన్నాథానికి మీ అమ్మాయి నివ్వడం నాకు ఇష్టమేనండి" అని చెప్పి లోపలకు వెళ్ళింది లోపలికివెళ్ళి "తల్లీ! సీతాదేవీ! ఈ దేశంలో అందరికి బట్టలియ్యి తల్లీ!" అని ప్రార్థించింది

ఆమె హృదయం దుఃఖంతో, కరుణతో స్పందించి పోయింది

ఓం తత్ సత్.